ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.03.2026 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో గత నెల రోజుల నుండి అస్థిరత కొనసాగుతున్నా, భారత్ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు.
3. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి, AIADMK కూటమి తోనూ, కాంగ్రెస్, డీఎంకే కూటమి తమ సీట్ల పంపకాన్ని ఖరారు చేసుకున్నాయి.
4. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా క్షయ నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
5. తొలి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఈరోజు భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో ప్రారంభమవుతాయి.

**NT. PM-SUMMIT**

పశ్చిమాసియాలో గత నెల రోజుల నుండి అస్థిరత కొనసాగుతున్నా, భారత్ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సంబంధాలను బలోపేతం చేయడంలో, నిర్ణయాలు తీసుకోవడంలో, సంక్షోభ నిర్వహణలో భారత్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అన్నారు. భారత్ సవాళ్ల నుంచి తప్పించుకోదని, నేరుగా ఎదుర్కొంటుందని మోదీ చెప్పారు. యుద్ధం పరిస్థితుల్లో భారత్ విధానం, వ్యూహం, సామర్థ్యాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోతోందని ప్రధానమంత్రి చెప్పారు. గల్ఫ్ నుండి గ్లోబల్

వెస్ట్ వరకు, గ్లోబల్ సౌత్ నుండి పొరుగు దేశాల వరకు, భారత్ అందరికీ అత్యంత విశ్వసనీయ భాగస్వామి అని పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల సమిష్టి కృషితో, ప్రతి సంక్షోభాన్ని ఎదుర్కొంటూ దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఇంధనం, ఎరువులు, నిత్యావసర వస్తువులు ఏవైనా సరే—తమ ప్రజలు కనీస ఇబ్బందులు పడకుండా దేశం నిరంతరం కృషి చేస్తోందని  ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

NSD

## PREZ-TB DAY

ఈరోజు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై టీబీ తీవ్ర ప్రభావం చూపుతోందని, ఇది నేటికీ ప్రజారోగ్య సవాలుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' అద్భుతమైన పురోగతి సాధిస్తోందని రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఉచిత వైద్యం అందించడం, రోగులకు పౌష్టికాహార సహాయాన్ని బలోపేతం చేయడం, మెరుగైన సంరక్షణ అందించడంలో మార్పులు వచ్చాయన్నారు. దేశం నుండి క్షయ వ్యాధిని శాశ్వతంగా తరిమికొట్టడానికి అందరూ సమిష్టి పట్టుదలతో కలిసి పనిచేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

NSD

## REV. PM-PRAYAGRAJ INCIDENT

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లా ఫాఫామౌ ప్రాంతంలో జరిగిన కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు.పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో నలుగురు కార్మికులు మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న 17 మందిని సహాయక సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు. మృతుల కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ప్రధానమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు తక్షణ వైద్య సాయం అందించాలని ఆదేశిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం

తరపున మృతులకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

NSD

## JAISHANKAR-TALKS

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. పశ్చిమ ఆసియా దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావం, ఇంధన భద్రతపై వీరిద్దరూ చర్చించారు. అనంతరం, జైశంకర్ గల్ఫ్ సహకార మండలి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. ఇందులో సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ రాయబారులు పాల్గొన్నారు. పశ్చిమ ఆసియా తాజా పరిస్థితులపై వీరు చర్చించారు. దాదాపు 80 లక్షల మంది భారతీయులు నివసిస్తున్న సౌదీ, యూఏఈ దేశాలు భారత్ కు అందిస్తున్న మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత్ హేరత్‌తో మాట్లాడిన జైశంకర్, ప్రాంతీయ భద్రతపై చర్చించారు. 'పొరుగు దేశాలకే ప్రథమ ప్రాధాన్యం, మహాసాగర్' విధానాలకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

NSD

### JAISHANKAR-INDIA RUSSIA

భారత్-రష్యా మధ్య  ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. నిన్న జరిగిన ఇండియా - రష్యా' సదస్సులో మంత్రి మాట్లాడుతూ, 2047 నాటికి భారత్ అణుశక్తి సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఈ ప్రక్రియలో రష్యాను విశ్వసనీయ భాగస్వామిగా అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఉన్న భాగస్వామ్యం' దశాబ్దాలుగా ప్రాంతీయ , ప్రపంచ శాంతికి దోహదపడుతోందని పేర్కొన్నారు.

NSD

### RAILWAY-KAVACH

భారతీయ రైల్వే ప్రయాగ్‌రాజ్ - కాన్పూర్ సెక్షన్ పరిధిలో 'కవచ్ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్‌ను ప్రారంభించింది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడంతో పాటు

ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రూపొందిన ఈ వ్యవస్థను తీసుకువచ్చామని రైల్వే శాఖ తెలిపింది. భవిష్యత్తులో వందే భారత్ సహా మరిన్ని రైళ్లకు దీనిని విస్తరిస్తారు. కవచ్ అనేది స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థ. ఇది రైళ్లు ఒకే పట్టాలపై ఎదురెదురుగా వచ్చినప్పుడు ప్రమాదాలను నివారించడానికి, సిగ్నలింగ్ లోపాలను సరిదిద్దేందుకు ఉపయోగపడుతుందని రైల్వేశాఖ తెలిపింది.

NSD

**NOMINATIONS-ASSEMBLY POLLS**

అసోం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పరిశీలన ఈరోజు జరుగుతుంది. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు గురువారం ఆఖరి గడువు. ఈ రెండు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో ఏప్రిల్ 9వ తేదీన ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. మరోవైపు, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మొదటి దశ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 30న విడుదల కానుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో ఓటింగ్ జరుగుతుంది. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహిస్తారు. అన్ని రాష్ట్రాలు, పుదుచ్చేరి ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరుగుతుంది.

NSD

## MORN. ECI - WEST BENGAL

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం నిన్న జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో ఆన్‌లైన్ సమీక్ష, శిక్షణా సమావేశాన్ని నిర్వహించింది. రాష్ట్రంలో హింస, ప్రలోభాలు లేని ఎన్నికలను నిర్వహించడానికి వీలుగా జిల్లా యంత్రాంగం, శాంతిభద్రతల సన్నద్ధతను ఉన్నతాధికారులు సమీక్షించారు. ఓటర్ల అవగాహన కార్యక్రమాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలను కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్ రిటర్నింగ్ అధికారులకు రేపు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కమిషన్ తెలిపింది.

NSD

## MORN. HP-FUEL CESS BILL

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ వాల్యూ యాడెడ్ టాక్స్ సవరణ బిల్లు-2026 ను ఆమోదించింది. దీని ద్వారా పెట్రోల్, డీజిల్‌లపై లీటరుకు గరిష్టంగా 5 రూపాయల వరకు సెస్ విధించే అధికారం ప్రభుత్వానికి లభిస్తుంది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనలు, వాకౌట్ మధ్య ఈ బిల్లు పాస్ అయింది. ఈ మొత్తాన్ని 'అనాథ, వితంతు సెస్'గా పిలుస్తారు. రేట్లను ప్రభుత్వం త్వరలోనే నోటిఫై చేస్తుంది. ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సమర్థించగా, ప్రతిపక్ష బీజేపీ దీనిని ప్రజావ్యతిరేక చర్యగా అభివర్ణించింది. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందని హెచ్చరించింది.

NSD

**TN-NDA ALLIANCE**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీఏ కూటమి సీట్ల పంపకం ఒప్పందాన్ని ఖరారు చేసింది. చెన్నైలో జరిగిన ఈ సమావేశానికి సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అధ్యక్షత వహించారు. ఈ ఒప్పందం ప్రకారం, అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే 178 స్థానాల్లో, బీజేపీ 27 స్థానాల్లో, డాక్టర్ అన్బుమణి నేతృత్వంలోని పీఎంకే వర్గం 18 స్థానాల్లో, టీటీవీ దినకరన్ నేతృత్వంలోని అమ్మ మక్కల్ మున్నేట్ర కచ్చి 11 స్థానాల్లో పోటీ చేస్తాయి. సీట్ల పంపకం ఒప్పందం అనంతరం మీడియాతో మాట్లాడుతూ… మహారాష్ట్ర, హర్యానా, బీహార్, ఢిల్లీ ఎన్నికల మాదిరిగానే తమిళనాడు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని పీయూష్ గోయల్ అన్నారు.

మరోవైపు, కాంగ్రెస్, డీఎంకే కూటమి కూడా నిన్న తమ సీట్ల పంపకాన్ని ఖరారు చేసుకున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 28 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని, రాజ్యసభ ఎన్నికల్లో ఒక స్థానంలో పోటీ చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై తెలిపారు.

NSD

**REV. TRUMP EXTENDS DEADLINE**

ఇరాన్ పై 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రెండ్రోజులుగా ఇరాన్ తో జరుపుతున్న చర్చలు ఫలవంతం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కాగా, తాము అమెరికాతో  ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని ఇరాన్ స్పష్టం చేసింది. విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్న హెచ్చరికలతో ట్రంప్ వెనక్కి తగ్గారని పేర్కొంది. మరోవైపు, ఇజ్రాయెల్ - లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో మౌలిక సదుపాయాల రక్షణకు అంతర్జాతీయ సమాజం ఏకం కావాలని సౌదీ అరేబియా, యూఏఈ కోరుతున్నాయి.

NSD

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.  పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఉరుములు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది. ఈనెల 26వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, మరాఠ్వాడ, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఉత్తర కర్ణాటక, దక్షిణ కర్ణాటక లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**ATHLETICS CHAMPIONSHIPS**

తొలి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఈరోజు భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో ప్రారంభమవుతాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో 97 మంది మహిళలతో సహా మొత్తం 278 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. సీనియర్, అండర్-20 విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయి. దేశంలో ఇండోర్ అథ్లెటిక్స్ క్యాలెండర్‌ను బలోపేతం చేసేందుకు, అథ్లెట్లకు సీజన్ ప్రారంభంలోనే పోటీ అవకాశాలను కల్పించేందుకు ఈ ఈవెంట్‌ను రూపొందించారు.

NSD

**PARAS** **NP-I** **23.03.2026**

**NT. PM-SUMMIT**

Prime Minister Narendra Modi today said that amid West Asia conflict India has demonstrated its capacity for relationship-building, decision-making, and crisis management. Addressing a summit organized by a private media in New Delhi, Mr Modi said that Since February 28, there has been global turbulence, yet even in such harsh and adverse conditions, India continues to move forward with confidence in its progress and commitment to development. Mr Modi asserted that India no longer avoids challenges instead, it confronts them**.**

**[S/B- PM MODI]**

The Prime Minister underlined that even in times of war-like situations the world is amazed by India's policy, strategy, and capability. Mr Modi added that from the Gulf to the Global West and from the Global South to neighbouring countries, India is a trusted partner for all. He said that with the collective efforts of 1.4 billion citizens, India is moving forward while facing every crisis, with the country's economy progressing rapidly. The Prime Minister further noted that the country continues its efforts to ensure that its citizens do not face minimal difficulties whether it is energy, fertilisers, or essential goods.

**[S/B- PM MODI]**

**PRIYA/AMAN/2150HRS**

**PARAS** **EP-1** **23.03.2026**

**PREZ-TB DAY**

On the eve of World Tuberculosis Day, President Droupadi Murmu stressed that Tuberculosis continues to pose a significant public health challenge, affecting millions of lives across the world. In her message, the President expressed happiness as the day is being celebrated on 24th March globally to raise awareness about the global challenge posed by Tuberculosis. President Murmu noted that the TB Mukt Bharat Abhiyan has made remarkable progress in expanding early diagnosis, ensuring free treatment, strengthening nutritional support and improving patient care. The President added that this progress underscores the shared determination and the strength of the National TB Elimination Programme. Further, the President urged all stakeholders to work together with collective resolve to end tuberculosis once and for all.

**PRIYA/1724HRS**

**PARAS EP-1 23.03.2026**

**JAISHANKAR-INDIA RUSSIA**

External Affairs Minister Dr S Jaishankar today said that India aims to increase its Nuclear energy generation capacity to 100 Gigawatt by 2047, considering Russia as a trusted and reliable partner for peaceful uses of Nuclear Energy. Virtually addressing the 'India and Russia: Towards a new bilateral agenda' conference, Dr Jaishankar said that Russia is India's foremost partner in civil nuclear energy. He noted that India and Russia share a Special and Privileged Strategic Partnership rooted in trust and mutual respect and over decades, the mutually beneficial cooperation of the nations have advanced regional and global peace, stability and progress. Dr Jaishankar underlined that both sides are committed to increasing the present annual trade to USD 100 billion by 2030 in a balanced and sustainable manner. The External Affairs Minister stressed that the two sides need to address issues such as non-tariff barriers and regulatory impediments, and utilizing the skilled Indian workforce. He further added that the evolving multipolar order requires greater cooperation including through BRICS, SCO, G20 and the UN. He said India, during its BRICS Chairmanship with a 'humanity first' and a 'people-centric' approach, looks forward to closely working with Russia to address shared challenges in a balanced and inclusive manner.

**PRIYA/AMAN/2022 HRS**

**TRIPTI MP-I 24.03.2026**

**JAISHANKAR-TALKS**

External Affairs Minister, Dr S Jaishankar held a telephonic conversation with US Secretary of State, Marco Rubio yesterday. In a social media post, he said their discussions were focused on the West Asia conflict and its impact on the international economy. Dr Jaishankar added that they both also talked about energy security concerns. The External Affairs Minister also met the envoys of the member states of the Gulf Cooperation Council (GCC) including Saudi Arabia and the United Arab Emirates yesterday. Saudi Arabia and the UAE alone are home to eight million Indians. The meeting was also attended by the ambassadors of Bahrain, Oman, Kuwait and Qatar. The

Minister said, on social media that he and the six ambassadors had exchanged views on the conflict in West Asia. Dr Jaishankar thanked them for their continued support to the Indian community in the region. Earlier in the day, the External Affairs Minister spoke to his Sri Lankan counterpart Vijitha Herath and discussed the repercussions of the West Asia conflict. He said, India stands committed to Neighbourhood First and Vision MAHASAGAR.

CB/0531

**PARAS EP-I 23.03.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. Sub Himalayan West Bengal and Sikkim are also likely to witness thunderstorms and hailstorms during the day. The weather agency has forecast thunderstorms and lightning over Andhra Pradesh, Marathwada, Madhya Maharashtra, Nagaland, Manipur, Mizoram, Tripura, North Interior Karnataka and South Interior Karnataka till the 26th of this month. Hot and humid weather will prevail over Kerala, Mahe, Konkan and Goa tomorrow.

**<><>PRIYA/RISHU/2042**

**PARAS::MEENU EP-I 23.03.2026**

**TN-NDA ALLIANCE**

The NDA alliance in Tamilnadu today finalized the seat sharing deal for assembly polls. The meeting in Chennai was led by senior BJP leader and Union Minister Piyush Goyal and AIADMK general secretary Edappadi Palanichamy. According to the agreement, AIADMK will contest on 178 seats, BJP on 27, the faction of PMK led by Dr. Anbumani will fight on 18 and Amma Makkal Munnetra Katchi led by TTV Dhinakaran will contest on 11 seats in the ensuing Assembly polls. Speaking to the media after the agreement of seats, Mr. Goyal said that NDA alliance will sweep Tamil Nadu elections just like Maharashtra, Haryana, Bihar and Delhi.

**<>Joy/ Chennai /MAIL/2121 HRS.**

**TRIPTI :: JAIRAJ MP-I 24.03.2026**

**TN-PUDUCHERRY ALLIANCES**

The NDA alliance in Tamil Nadu has finalized the seat sharing deal for Assembly Polls. The meeting in Chennai was led by senior BJP leader Piyush

Goyal and AIADMK General Secretary Edappadi Palanichamy. According to the agreement, AIADMK will contest on 178 seats, BJP on 27, the faction of PMK led by Dr. Anbumani Ramadoss will fight on 18 and Amma Makkal Munnetra Katchi led by TTV Dhinakaran will contest on 11 seats in the ensuing Assembly polls. Speaking to the media, Mr. Goyal said, NDA alliance will sweep Tamil Nadu elections just like Maharashtra, Haryana, Bihar and Delhi. Congress and DMK also finalised their seat sharing agreement yesterday. State Congress President K Selvaperunthagai said, the party will contest on 28 assembly seats, along with one seat in the upcoming Rajya Sabha elections.

Meanwhile in Puducherry also Congress and the Dravida Munnetra Kazhagam finalised a seat-sharing agreement. Congress will contest 16 seats, while the DMK has been allotted the remaining 14 seats for the upcoming Assembly Elections in the Union Territory. The DMK will, in turn, allocate one seat each to INDI alliance partners, Viduthalai Chiruthaigal Katchi and the Communist Party of India.

<><><>CB/ 0600

**TRIPTI::JAIRAJ MP-I 24.03.2026**

**MORN. ECI - WEST BENGAL**

The Election Commission yesterday held an online review and training session for the District Election Officers, Superintendents of Police, Commissioners of Police and other officers of West Bengal. In order to ensure violence-free, intimidation-free, inducement-free elections in the state, senior officers of the Commission reviewed the preparedness of the district administration and law and order machinery for the Assembly Elections. During the meeting, the senior officers assured Minimum Facilities at all polling stations including voter awareness and outreach activities. The commission said, it will conduct training of Returning Officers of West Bengal tomorrow.

**<><>CB/AMAN/ROHAN/0539**

**TRIPTI MP-I 24.03.2026**

**MORN. HP-FUEL CESS BILL**

The Himachal Pradesh Legislative Assembly passed the Himachal Pradesh Value Added Tax (Amendment) Bill, 2026, enabling the state government to levy a cess of up to 5 rupees per litre on petrol and high-speed diesel, despite strong protest by the opposition and a boycott of the

proceedings. The proposed levy, termed as an orphan and widow cess, will be imposed at rates to be notified by the government, with an upper ceiling of 5 rupees per litre. Chief Minister Sukhvinder Singh Sukhu defended the decision, stating that the government retains flexibility in fixing the rate. The opposition Bharatiya Janata Party (BJP), however, termed the move anti-people and warned of a cascading impact on inflation.

<<>> CB/ ANI/ 0535

**PARAS** **EP II** **23.03.26**

**FUR. REV. TRUMP EXTENDS DEADLINE**

U.S. President Donald Trump has announced a five-day extension to his deadline for Iran to reopen the Strait of Hormuz, saying the US will hold off on power plant strikes for five days. Mr. Trump made this announcement in a social media post, just hours ahead of the earlier deadline. He noted that recent discussions between US and Iranian officials have been very good and productive, expressing optimism that they could lead to a complete and total resolution of the conflict. He said, the suspension of his threat to attack Iranian power plants was subject to the success of the ongoing meetings and discussions. The U.S. President added that negotiations are set to continue throughout the week as both sides work toward a possible diplomatic breakthrough.

Meanwhile, Iranian state media reported that Tehran has firmly rejected the prospect of talks with Washington, emphasizing that no direct dialogue is currently taking place between the two sides. In a statement carried by the Semi official Mehr news agency, Iran's Foreign Ministry dismissed recent remarks by U.S. President Trump, suggesting they are intended to ease pressure on global energy markets and buy time for potential military planning.

Despite these diplomatic signals, the situation on the ground remains volatile. In Israel's northern theatre, military operations in southern Lebanon are intensifying, with continued airstrikes and demolitions reported in border areas. Finance Minister Bezalel Smotrich said Israel should extend its border up to the Litani River, marking one of the clearest statements yet by a senior official on the possibility of seizing Lebanese territory in operations targeting

Hezbollah.

Across the Gulf, regional countries are navigating a complex and evolving security environment. Officials in Saudi Arabia, Qatar and Bahrain have called for a lasting resolution that addresses missile and drone threats to civilian infrastructure. Oman continues mediation efforts focused on securing safe navigation through the Strait of Hormuz, while Gulf states increasingly stress the need for guarantees against future attacks on critical energy and desalination facilities.In the United Arab Emirates, air defence systems remain on high alert. Authorities report intercepting seven missiles and sixteen drones in the past several hours. Presidential adviser Anwar Gargash has criticised the pace of the international response, while reiterating the UAE's support for a coalition of more than twenty countries calling for a halt to attacks on civilian infrastructure and the protection of freedom of navigation in Gulf waters.

**Vinod Kumar /Dubai/MAIL/2013 HRS.**

**PARAS EP II 23.03.26**

**REV. TRUMP EXTENDS DEADLINE**

U.S. President Donald Trump has announced a five-day extension to his deadline for Iran to reopen the Strait of Hormuz, saying the US will hold off on power plant strikes for five days. Mr. Trump made this announcement in a social media post, just hours ahead of the earlier deadline. He noted that recent discussions between US and Iranian officials have been very good and productive, expressing optimism that they could lead to a complete and total resolution of the conflict. He said, the suspension of his threat to attack Iranian power plants was subject to the success of the ongoing meetings and discussions. The U.S. President added that negotiations are set to continue throughout the week as both sides work toward a possible diplomatic breakthrough. Meanwhile, Iranian state media reported that Tehran has firmly rejected the prospect of talks with Washington, emphasizing that no direct dialogue is currently taking place between the two sides. In a statement carried by the Semi official Mehr news agency, Iran's Foreign Ministry dismissed recent remarks by U.S. President Trump, suggesting they are intended to ease pressure on global energy markets and buy time for potential military planning.

<><><>**RUPESH/NET/1810 HRS**

**PARAS EP-I 23.03.2026**

**NOMINATIONS-ASSEMBLY POLLS**

The filing of nomination papers has ended for Assam, Keralam and Puducherry assembly elections. The scrutiny of nomination papers will be taken up tomorrow. Last date for withdrawal of candidature is Thursday. Single-phase polling in the two states and the Union Territory will be held on 9th of next month. The notification for assembly polls in Tamil Nadu and for the first phase of polls in West Bengal will be issued on 30th of this month. In Tamil Nadu, voting will take place in a single phase on 23rd of April. In West Bengal, voting will be conducted in two phases on 23rd and 29th of April. Notification for the second phase of polling in West Bengal will be issued on 2nd of April. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May.

**<><>SWATI/CB/1941**

**PARAS EP-I 23.03.2026**

**RAILWAY-KAVACH**

Indian Railways has successfully commissioned the Kavach Automatic Train Protection System on the Prayagraj (Excluding) - Kanpur (Excluding) section (190 Route Kilometres) of Delhi-Howrah high-density corridor. Ministry of Railways said that the commissioning marks a significant milestone in running trains at 160 KMPH and enhancing railway safety and improving operational efficiency on one of the most vital sections of Indian Railway. Kavach system was implemented through Train No. 14163, where the General Manager conducted a footplate inspection onboard it from Subedarganj to Manauri station to assess the performance of the Kavach system. Prior to commissioning, extensive and rigorous trials were successfully conducted. The Ministry said in the first phase, Kavach will be enabled on eight pairs of trains: 14113/14114, 14163/14164,12307/12308, 12417/12418, 22437/22438, 15003/15004, 20433/20434, and 12403/12404. Additional trains and Vande Bharat will be progressively included. Kavach is an indigenously developed Automatic Train Protection system under the Make in India initiative and is being progressively deployed across Indian Railways to strengthen safety and modernize train operations.

**<><>PRIYA/RISHU/ROHAN/1953**

**TRIPTI MP II 24.03.26**

**ATHLETICS CHAMPIONSHIPS**

The inaugural National Indoor Athletics Championships will begin at Kalinga Stadium in Bhubaneswar today marking a new chapter for track and field in the country. The two-day meet has drawn 278 entries, including 97 women, and will feature competition in both senior and under-20 categories. Organizers say the event is designed to strengthen India's indoor athletics calendar and provide athletes with early-season competitive opportunities.

Rising Odisha sprinter Animesh Kujur will compete in the men's 60 meters with the aim to build momentum for the 2026 season. Tamil Nadu's Praveen Chithravel, an international-level jumper, is set to take part in the men's long jump. The first medal event of the championships will be the men's 3,000 meters on the opening day. The competition concludes tomorrow.

**<<>> NANDINI/NET/CB/0458**